

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com


కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,6 మే 2025

8 పేజీలు


## అకాల వర్షం..

# రైతులకు అపార నష్టం





### - అన్ని విధాలా ఆదుకుంటాం

### - పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల

**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్యబ్యూరో** : రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం పెద్దాపురం మండలం జే.తిమ్మాపురం, జగ్గంపేట మండలం కాట్రావల్లి గ్రామాల్లో ఆదివారం కురిసిన అకాల వర్షంతో కల్లాలలో తడిచిపోయిన ధాన్యాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి,జాయింట్ కలెక్టర్ రాహుల్‌మీనా, పౌరసరఫరాలు,వ్యవసాయం,సహకారశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.కల్లాల్లో ధాన్యం ఎండబెట్టుతున్న రైతులతో మాట్లాడి కూటమి ప్రభుత్వం రైతులకు అన్నివిధాలుగా న్యాయం చేస్తుందని భరోసా కల్పించారు. భోజనం విరామం అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ రూరల్ నియోజకవర్గం కాకినాడ రూరల్ మండలం చీడిగా హైవే రోడ్డుపై తడిచిపోయిన ధాన్యాన్ని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీతో కలిసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ అకాలవర్షం కారణంగా రైతులకు అపారనష్టం కలిగిందన్నారు. ఈ వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం బాధ్యత తీసుకుని కొనుగోలు చేస్తుందని ఆయన ఈసందర్భంగా తెలిపారు.గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సూచనలు మేరకు క్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం

- తరువాయి 2లో..



## రహదారులకు 'అటవీ' క్లియరెన్స్ ఇప్పించండి

### – కమీషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే శిరీష దేవి

**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీ గిరిజన గ్రామాలమధ్య నిర్మించతలపెట్టిన ముఖ్యమైన రహదారులు నిర్మాణంఅటవీశాఖ అభ్యంతరాలతో మధ్యలో నిలిచిపోయాయని, మరికొన్ని ఆగిపోయాయని, ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ మరియు అటవీ శాఖ ఓఎస్‌డి, సీనియర్ ఐఏఎస్ అధికారి కృష్ణ తేజకు విజ్ఞప్తి చేశారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ కమిషనర్ కృష్ణతేజను ఆయన కార్యాలయంలో సోమవారం కలిసారు.ఈసందర్భంగా రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజ వర్గం పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాలకు రహదారులు మంజూరైనా ఫారెస్ట్ క్లియరెన్స్

- తరువాయి 2లో..

# అక్రమాలు ప్రక్షాళన..!

- ఆ రెండు ప్లాన్లు రద్దు చేసిన 'కుడా'
- కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ కూల్చివేతకు పంచాయితీ శాఖ నోటీసులు
- అక్రమార్కుల అక్రమాలపై స్పందించిన కలెక్టర్ షాన్మోహన్‌కి ప్రజలు అభినందనలు
- విద్యుత్ సర్వీసులు తొలగింపునకు ఎలక్ట్రికల్ ఏఈకి ఆదేశాలు

### 'బోగస్ అనుమతులు అక్రమ నిర్మాణాలతో ప్రాణాల చలగాటం' పై కలెక్టర్ కన్నెర్ర

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో**


డైనమిక్ కలెక్టర్ షాన్మోహన్ కాకినాడ జిల్లా పరిపాలనలో నిజాయితీ, సమర్ధత గల పనితీరుతో లక్షలాది ప్రజల గుండెల్లో అభిమానాన్ని సొంతం చేసుకున్నారు.అదేసమర్ధత, చురుకైన స్పందనతో తిమ్మాపురం గ్రామంలో బోగస్ అనుమతులు ,అక్రమ నిర్మాణాలతో ప్రజల ప్రాణాలతో చలగాటం'పై కన్నెర్ర చేసి ప్రక్షాళన చేయడం ద్వారా గొప్ప అభినందనలు ప్రజల నుంచి సొంతం చేసుకున్నారు. సరైన సమయంలో సమర్ధత గల సుపరిపాలన అందించి అవినీతి అధికారుల గుండెల్లో రైళ్ళుపరిగెత్తించారు.బి.ఎ.నెం.103/2024, బి.ఎ.నెం. 104/2024 పంచాయితీ నుంచి ఇచ్చిన రెండు ప్లాన్ల అనుమతులను దుర్వినియోగం చేయడంపై రద్దు చేసిన కాకినాడ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ వైస్‌చైర్మన్ భావన ఐఎఎస్‌కి ప్రజలు అభినందనలు తెలిపారు.

**దీనికి సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి...**

కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని పాత సర్వే నెంబరు 284/1-2, కొత్త సర్వే నెంబరు 329/2లో 532 




సూర్యలో ప్రధాన శీర్షికగా ప్రచురించిన సంచలన కథనం



రెండు ప్లాన్లు రద్దు చేస్తూ జారీ చేసిన ఆదేశాలు

చ.గ.లలో తూర్పువైపు ఏలేరు కాలువ, హైటెన్షన్ టవర్ లైన్ వైర్లు ఉన్నాయి. పడమర వైపు కాకినాడ టూ పిఠాపురం 100అడుగుల రోడ్డు వుంది. 532 చ.గ. స్థలంలో అతి పెద్ద 12షాపుల షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం సాగుతోంది.ఈఅతిపెద్ద కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ అనుమతులు-కుడా' నుంచి తీసుకోవాలి అంటే నాన్ లేఔట్ అభివృద్ధి ఫీజులు క్రింద 18.5 శాతం ప్రభుత్వానికి చెల్లించాలి. అక్కడ గజం రూ.15,000 వుంది. సుమారుగా 16 లక్షలు కుడా'కి చెల్లించిన తరువాత అనుమతులు అందుతాయి.

- తరువాయి 2లో..

# అక్రమాలు ప్రక్షాళన..!

**మొదటిపేజి తరువాయి**

అలాగే ప్లాన్లో కొంత నిర్మాణం మార్టిగేజ్గా మరియు సెట్బ్యాక్స్గా ఖాళీ స్థలం వదిలాలి.ఇలా నిర్మాణం చేస్తే చాలా చిన్నగా భవనం వస్తుంది. ఇక్కడే అక్రమార్కులందరూ జత కట్టారు. ఈ 532 చ.గ. స్థలాన్ని రెండు డాక్యుమెంట్లుగా రిజిస్ట్రేషన్ చేయించారు.

వాటితో రెండు ప్లాన్లు పొందారు. పంచాయితీకి కనీస ఛార్జీలు చెల్లించలేదు.కేవలం రూ యాభై వేల కన్నా తక్కువే చెల్లించినట్లు, అనుమతులు పొందినట్లు చేబుతున్నారు. ఈ ప్లాన్లతో బ్యాంకులో రుణం పొందారు. పొందిన ప్లాన్లకి పూర్తి వ్యతిరేకంగా ఒకే అతిపెద్ద కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు. ఇందులో చాలామంది అధికారులకు వాటాలుగా లక్షలాది రూపాయలు లంచాలుగా ఇచ్చారని బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. అలాగే మరింత బరితెగించి హైటెన్షన్ టవర్ ల్కెన్ వైర్లు క్రిందకే బిల్డింగ్ వచ్చినా నిబంధనలు అతిక్రమించి మరీ రెచ్చిపోయారు. వాస్తవాలు కళ్ళకి కట్టేలా జాతీయ తెలుగు దినపత్రిక సూర్యలో ప్రత్యేక కథనం రావడంతో డ్కెనమిక్ కలెక్టర్' షాన్మోహన్ స్పందించారు. ఆయన స్పందనకు సూర్య శిరస్సు వంచి అభినందనలు అందిస్తోంది. కలెక్టర్ షాన్మోహన్అవినీతి అధికారులపై కన్నెర్ర చేయడంతో అక్రమాలపై ప్రక్షాళన ప్రారంభమైంది.


**రెండు ప్లాన్లు రద్దు... షాపింగ్ కాంప్లెక్స్ కూల్చివేతకు నోటీసులు..**
రెండు ఇంటి భవన నిర్మాణ అనుమతులు తీసుకుని వాటికి పూర్తి వ్యతిరేకంగా ఒకే అతి పెద్ద 12 షాపులు గల షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టినందుకు, హైటెన్షన్ టవర్ ల్కెన్కు దగ్గరగా భవంటి నిర్మించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నందుకు పంచాయితీ కార్యదర్శి పి.శ్రీనివాస్ రి.క.నెం.02/25 05.05.2025న రెండు ప్లాన్లు రద్దు చేయవలసినదిగా కుడా అధికారులను కోరియున్నారు. ఆ లెటర్ ప్రకారం కుడా విసి బావన ఐఎఎస్ ,ప్లానింగ్ సిపివో రాజులు రద్దు చేసినట్లుగా సమాచారం వుంది.

**నిబంధనలకు విరుద్ధంగా కట్టిన కమర్షియల్ భవనాన్ని కూల్చివేతలు....**
జీ.వో.ఎం.ఎస్. నెంబర్ 67, రూల్ నెంబర్ 28 ప్రకారం కూల్చివేతకు రెండు నోటీసులు సోమవారం సాయంత్రం పంచాయితీ శాఖ అధికారులు గోడలకు అంటించి అందించారు. ఇందులో యజమానికి వ్యతిరేకంగా నిర్మించిన నిర్మాణాలను, షాపుల షట్టర్లను వారం రోజుల్లో భవనాన్ని తొలగించవలసినదిగా ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత ఆ ఏరియా ఎలక్ట్రికల్ ఏఈకి విద్యుత్ సర్వీసులు నిలుపుదల చేయాల్సిందిగా కోరుతూ ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా నిలిచిన అక్రమ నిర్మాణంపై కొరడా జూలిపించిన కలెక్టర్ షాన్మోహన్కు పేరుపేరునా ప్రతీ అధికారికి ప్రజలు కృతజ్ఞతలను తెలియజేస్తున్నారు.

# పేద ప్రజల వైద్య సేవల నిమిత్తం

# కేఎస్పీఎల్ అందిన సహకార చాలా గొప్పది

**– జిల్లా కలెక్టరు షాన్ మోహన్**



**కాకినాడ :** కేఎస్ పిఎల్ సీఎస్ఆర్ నిధులు రూ.55 లక్షల వ్యయంతో సమకూర్చిన ఎక్విప్మెంట్ ను జీజీహెచ్ కు అప్పగించిన జిల్లా కలెక్టర్, ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఇతర ప్రజాప్రతినిధులు..

నిత్యం వేలాది మందికి వైద్య సేవలు అందిస్తున్న కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆస్పత్రికి కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్ రూ.55 లక్షలతో ఎక్విప్మెంట్ అందజేయడం అభినందనీయమని జిల్లా కలెక్టరు షాణ్ మోహన్ పేర్కొన్నారు.

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి సామాజిక బాధ్యత కింద కాకినాడ సీ పోర్టు లిమిటెడ్ ప్రజా సంక్షేమర్థం విరాళంగా అందించిన 3 వెంటిలేటర్లను, 8 మల్టీపారా మానిటర్లు, 8 ఐసీయూ పడకలు, 8 గైనకాలజీ పరిశీలన బెంచీలను సోమవారం జీజీహెచ్ ట్రామా కేర్లో జిల్లా కలెక్టరు షణ్మోహన్..కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు మర్రెడ్డి శ్రీనివాసు,కేఎస్పీఎల్ ఎండీ కె.వి.రావు తదితర ప్రముఖుల చేతుల మీదుగా ప్రారంభిచి జీజీహెచ్ వైద్యులకు అప్పగించారు. అనంతరం సర్జరీ సెమినార్ హాల్లో జరిగిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జీజీహెచ్ కు సంబంధించి ఈ రోజు చాలా ప్రత్యేకమైనదన్నారు. సంవత్సర కాలంలో రూ.55 లక్షలతో ఎక్విప్మెంట్ సమకూర్చడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉభయగోదావరి జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలకు విరివిగా వైద్య సేవలు అందిస్తున్న జీజీహెచ్ వైద్య సేవలను మరింత బొలోపేతం చేసేందుకు కేఎస్పీఎల్ గొప్ప తోడ్పాటును అందించిందని ఈ సందర్భంగా కెఎస్ పిల్ ఎండీ కేవీ.రావుకు జిల్లా కలెక్టర్ షాణ్ మోహన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వైద్య సేవలు అందించడంలో కాకినాడ జీజీహెచ్ రాష్ట్ర స్థాయిలోనే మంచి పేరు సంపాదించుకుందని, ఈ ఆసుపత్రి మరింత అభివృద్ధి చేయడాని ప్రభుత్వం కృషి చేస్తుందని దీనితో పాటు జిల్లాలోని ఇతర ఆసుపత్రుల అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టరు కోరారు.

పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ నాలుగైదు జిల్లాల నుంచి ప్రజలు నిత్యం జీజీహెచ్ కు వైద్య సేవలు నిమిత్తం వస్తూ ఉంటారన్నారు. గత సంవత్సరంలో 8 లక్షల మంది ఔట్ పేషెంట్లు, 17 వేల మంది ఇన్ పేషెంట్స్ వైద్య సేవలు పొందగా సుమారుగా 45 వేల సర్జరీలు జీజీహెచ్ ద్వారా జరిగాయని ఎంపీ తెలిపారు. జీజీహెచ్ అభివృద్ధికి ప్రజాప్రతినిధులుగా తాము,అధికారులు తమ వంతు బాధ్యతగా చిత్తశుద్ధితో కృషి చేయడం జరిగిందన్నారు. రంగరాయ వైద్య కళాశాలకు టీచింగ్ ఆసుపత్రిగా జీజీహెచ్ అనుబంధంగా పనిచేస్తూ భవిష్యత్తు తరాలకు వైద్య సేవలను అందించే వైద్యులను అందిస్తుందన్నారు. క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్న నేపథ్యంలో త్వరలో జీజీహెచ్ లో ప్రత్యేక క్యాన్సర్ విభాగాన్ని ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టరు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇంత పెద్ద ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసే లక్ష్యంతో కేఎస్పీఎల్ సామాజిక బాధ్యత కింద అందించిన సహకారం చాలా గొప్పదని ఎంపీ ఈ సందర్భంగా కొనియాడారు. భవిష్యత్తులో పీఎం స్వీయ సురక్ష యోజన కింద గౌరవ పీఎం నరేంద్ర మోడీ సహకారాన్ని కోరడం జరుగుతుందని, జీజీహెచ్ కు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు బాధ్యతగా కృషి చేయడం జరుగుతుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కాకినాడ జీజీహెచ్ కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఇదివరకు చాలా సందర్భాల్లో కేఎఫ్ సీఎల్ తమ వంతు సహకారాన్ని జీజీహెచ్ కు అందించిందని ఆయన గుర్తు చేశారు. మరో సారి సామాజిక బాధ్యత కింద ఇంత పెద్ద యంత్ర పరికరాలు అందించడం శుభ పరిణామం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీజీహెచ్ అభివృద్ధికి చాలా ప్రణాళికలు సిద్ధం చేస్తుందని, నిర్మాణంలో ఉన్న ఎంసీహెచ్ బ్లాక్ నిర్మాణం పనులు పూర్తయితే భవిష్యత్తులో 500 పడకలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే కొండబాబు తెలిపారు.

ఈ సందర్భంగా కేఎస్పీఎల్ ఎండీ కేవీ.రావును జిల్లా కలెక్టరు,ఎంపీ, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యే తదితరులు ప్రత్యేకంగా సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.పీ.ఆర్.విఠల్, కేఎస్పీఎల్ సీఈవో మురళీధర్,వివిధ విభాగాల వైద్య అధికారులు, ఏపీఎంఎస్ ఐడిసి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం.. రైతులకు అపార నష్టం

**మొదటిపేజి తరువాయి**

ఉన్న పరిస్థితిని బట్టి హడావిడిగా రైతులు ఎవరూ తొందరపడి దళారులు, మధ్యవర్తుల బారినపడి తక్కువ ధరకు తమ ధాన్యాన్ని అమ్ముకోవద్దని మంత్రి హితవు పలికారు. కాకినాడ జిల్లాలో ఇప్పటివరకు రైతు సేవా కేంద్రాల ద్వారా 59 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కనుగోలు చేయడం జరిగిందన్నారు. 95 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న కనీస మద్దతు ధరకు మాత్రమే ప్రతి ఒక్క రైతు ధాన్యాన్ని అమ్ముకోవాలని ఆయన తెలిపారు. గత సంవత్సరం వైసీపీ ప్రభుత్వంతో పోల్చుకుంటే 11 లక్షల మెట్రిక్ టన్నులు అదనంగా కూటమి ప్రభుత్వం కనుగోలు చేసిందన్నారు. రాష్ట్ర చరిత్రలో మొట్టమొదసరిగా 11 వేల 300 కోట్ల రూపాయలు రైతులు ఖాతాల్లో జమ చేసామని తెలిపారు. కాకినాడ జిల్లాలో 225 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సిబ్బందితో పాటు గోనె సంచలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ అకాల వరుసల ప్రభావం కొన్ని ప్రాంతాల మీద అధికంగా పడిందని రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎవరు అపోహలు నమ్మవద్దని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంత్రి పర్యటనలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెడెం దొరబాబు, పౌరసరపల సంస్థ మేనేజర్ ఎం.దేవులా నాయక్, వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్ కుమార్, సహకారశాఖ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారులకు 'అటవీ' క్లియరెన్స్ ఇప్పించండి

**మొదటిపేజి తరువాయి**

లేకపోవడం కారణంగా ఆగిపోయిన రహదారులు వలన ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను వివరించారు. ఈవిధంగా ఆగిపోయిన రహదారులకు త్వరగా ఫారెస్ట్ క్లియరెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా మారేడుమిల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్, రంప పురాతన ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ సమస్యలు చెప్పడం జరిగింది. ఆయా సమస్యలపై కమిషనర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారంపై సూచనలు జారీ చేశారని ఎమ్మెల్యే శిరీష దేవి పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే నివేదించిన ప్రకారం అమలు చేయాలని ఆదేశించడం జరిగింది.

## మానవత ఆధ్వర్యంలో చలివేంద్రం

**చింతలపూడి,మేజర్ న్యూస్ :** చింతలపూడి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ శాఖ ఆధ్వర్యంలో కొత్త బస్ స్టాండ్లో సోమవారం చలివేంద్రం ప్రారంభించారు. స్థానిక ఆయిల్ మిల్, రైస్ మిల్ యజమానులు మాడా సత్యనారాయణ, మాడా శ్రీనివాస రావు ఆర్థిక సహాయంతో ఈ చలివేంద్రం నడప బడుతుందిఈ కార్యక్రమంలోడాక్టర్ ఎ.సత్యనారాయణ,జె.విశ్వేశ్వర రావు, ఎ.రాజారావు,కె.నాగ చిన్నారావు,ఎస్.కిరణ్, ఎం.సామ్యూల్ ,ఎన్ రాజా,బివిఎస్ఎన్ రాజు,పి.గాంధీ,ఎం.సత్యేంద్ర కుమార్, టి.అప్పారావు,ఆర్టిసి కంట్రోలర్ ఆర్ఎస్ నారాయణ పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ ఆస్తులు వేలం కోసం జిల్లాస్థాయి కమిటీ

**– ఉత్తర్వులు జారీచేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్పెషల్ కోర్టు ఏలూరు వారి ఉత్తర్వులు, ప్రభుత్వ జి.వో. నెం.519, తేది 9.4.2025 మేరకు అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేయడానికి జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీచేశారు. ఏలూరు,జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజనల్ అధికారులు, జిల్లా రిజిస్ట్రార్ ,డిపిఆర్ఓ, జిల్లా ఐటి అధికారి(డిఐవో ఎన్ఐసి), సిఐడి అధనపు ఎస్పీ, నగరపాలక సంస్థ ఏవో, ఏలూరు స్పెషల్ కోర్ట్ అగ్రిగోల్డ్ సంస్థ సూచించిన పేర్ల సీతారామ స్వామిని ఆథరైజ్డ్ మెంబరుగా జిల్లాస్థాయి కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.సిఐడి అధనపు ఎస్పీ కమిటీ మెంబర్ కన్వీనర్గా వ్యవహరిస్తారు.ఏలూరు అర్బన్, ద్వారకాతిరుమల మండల తహశీల్దార్లు, జిల్లాస్థాయి కమిటీకి,పోలీస్, సిఐడి ధర్యాప్తు ఏజెన్సీల విచారణ సమయంలో వారికి సహకరించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులు ఎక్కడ ఉన్నాయో పరిశీలించడం, సంబంధిత సబ్ రిజిస్ట్రార్ నుండి భూముల విలువ సేకరించడం, అధీకృత సంస్థల నుండి సరసమైన మార్కెట్ ధర సేకరించడం, అగ్రిగోల్డ్ భూములు రెవిన్యూ రికార్డుల్లో మ్యూటేషన్ చేయడం, జిల్లాస్థాయి కమిటీ విధులుగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# సమన్వయంతో పనిచేయాలి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** జిల్లాలో నూతనంగా ఏర్పడిన అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యకలాపాలు అత్యంత సమర్ధవంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు బోర్డు కమిటీ సభ్యులు పూర్తి సమన్వయంతో పాటు పడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు అముడా ఉపాధ్యక్షులు టి.నిషాంతి సూచించారు. సోమవారం స్థానిక అముడా కార్యాలయము నందు అముడా అధ్య క్షుడు అల్లాడ స్వామి నాయుడు అధ్యక్షతన బోర్డు సభ్యులతో ప్రప్రథమంగా సమావేశాన్ని నిర్వహించి బోర్డు కార్యకలాపాల తీరు గూర్చి చర్చించి ప్రతిపాదనలపై పలు తీర్మానాలకు ఆమోదించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ అముడా అథారిటీ ఏర్పడిన తర్వాత కార్యాలయం జీవో నెంబర్ 35 ప్రకారం ఎస్టాబ్లిష్మెంట్, ఫర్నిచర్, అథారిటీకి సంబంధించిన నిబంధనలు గూర్చి బోర్డు సభ్యులకు వివరించామన్నారు. కార్యనిర్వాహక కమిటీ ఏర్పాటు, కమిటీ విధి విధానాలు గూర్చి వివరించారు. అముడా పరిధిలో భవన నిర్మాణ అనుమతులు ఫీజులు నిర్ణయం, లేఅవుట్లు భవనాలు అనుమతులు కార్యాలయానికి సంబం ధించిన అంశాలకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, లోగో డిజైనింగ్, పంచాయితీ నుండి డెవలప్మెంట్ చార్జీలు ఆన్లైన్లో వసూలు చేయు సాఫ్ట్వేర్ గురించి, 300 గజాలు పైబడిన అను మతులన్నింటినీ అముడా పరిధిలోనే ఇచ్చేందుకు సాఫ్ట్వేర్ ఏర్పాటు గురించి వివరించారు. ప్రస్తుతం అద్దెభవనంలో అముడా కార్యాలయం కొనసాగు తోందన్నారు. ప్రస్తుతం అముడా పరిధిలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు మాత్రమే ఉన్నాయని మిగిలినవి, రుడా పరిధిలో ఉన్నాయని, జిల్లా అంతటిని యూనిట్గా చేసే విధముగా అముడా పరిధిలోకి తీసుకురావడానికి ప్రతిపాదించామన్నారు. జిల్లాలో ప్రభుత్వ భూములు ఉపయోగ పడేవి ఏమైనా ఉన్నయెడల అముడాకు అప్పగించాలని జిల్లా యంత్రాంగాన్ని కోరుతూ బోర్డు తీర్మానించి దన్నారు. అముడా పరిధిలో ఇంజనీరింగ్, ఎస్టేట్ వింగ్ అకౌంటింగ్ విభాగాలను ఏర్పాటుకు ప్రభుత్వం ద్వారా ఏర్పాటుకు బోర్డు ప్రతిపాదించిందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు కూడా సభ్యులను ఉద్దేశించి అముడా అభివృద్ధికి సభ్యులందరు తమ విభాగాలకు సంబంధించిన సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. బోర్డు సభ్యులు ట్రాన్స్కో ఎస్.ఈ. ఎస్ రాజబాబు, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ శంకర్ రావు, రహదారులు భవనాల శాఖ ఎస్ఈ బి.రాము, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీ.కే.పీ.ప్రసాద్, ప్లానింగ్ అధికారి ఎ.సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.


# చింతూరులో మే 16న జరిగే ఆదివాసి హక్కుల గర్జన సభను జయప్రదం చేయండి

– ఆదివాసి సంక్షేమ పరిషత్



**ఎటపాక,మేజర్న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం ధమ్మక్కగూడెం గ్రామం నందు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆదివాసి హక్కుల గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను సోమవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎటపాక మండలం కన్వీనర్ గుండి లక్ష్మణ్ మాట్లాడుతూ ఆదివాసులకు ఉద్యోగ భద్రత కోసం 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ నియమకాల కోసం లోకల్ క్యాడర్ పోస్టులను స్థానిక ఆదివాసి నిరుద్యోగ అభ్యర్ధులతోనే భర్తీ చేసే విధంగా ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేసిన తర్వాతనే మెగా డీఎస్సీ 2025 నియామకాలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ పోస్టులను మినహాయించి ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ "ప్రకటించి ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఎంతో త్యాగం చేసి భూములు ఇచ్చిన ఆదివాసి నిర్వాసితులకు భూమికి భూమి, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం గా నష్టపరిహారం చెల్లించాలని, ఆర్ & ఆర్ ప్యాకేజీ పూర్తిగా చెల్లించాలని అదేవిధంగా అమరావతి రైతులకు ఇచ్చినట్టే నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు ఎటపాక మండల కన్వీనర్ వెంకటమ్మ, కుంజ నాగేశ్వరరావు, సోడే నాగమణి, నరసింహారావు, రుక్మి, సూట్రు వెంకటలక్ష్మి, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఈ నెల 6, 7 తేదీలలో ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షలు–2025 స్థానిక శ్రీనివాస ఇంజనీరింగ్ మరియు బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.ఎల్.ఎన్. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని ఆమె ఛాంబర్ నందు ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ ప్రవేశ పరీక్ష–2025 సన్నద్ధతపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలిటెక్నిక్ డిప్లమో విద్యాభ్యాసం పూర్తిచేసిన విద్యార్థులు ఈ కామన్ ప్రవేశ పరీక్షకు అర్హులని, జిల్లాలో సుమారు 800 మంది ఈ పరీక్షకు హాజరు కానున్నారన్నారు. ఈ ప్రవేశ పరీక్ష అర్హత సాధించినవారు నేరుగా ఇంజనీరింగ్ రెండవ సంవత్సరంలో ప్రవేశం పొందవచ్చునన్నారు. ఈ ప్రవేశ పరీక్ష నిర్వహణకు రెండు పరీక్షా కేంద్రాలను కాట్రేనికోన మండలం చెయ్యేరు శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజ్, స్థానిక భట్లపాలెం బివిసి ఇంజనీరింగ్ కళాశాలలో ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షను రెండు ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు రెండు బ్యాచ్లుగా నిర్వహిస్తారని తెలిపారు. రెండు పరీక్షా కేంద్రాలలో రెండు బ్యాచులకు గాను రోజుకు 400 చొప్పున రెండు రోజులలో 800 మంది పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద శాంతి భద్రతల పరిరక్షణ, త్రాగునీరు వసతిని కల్పించడం, నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో పాటు మెడికల్ క్యాంపు నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు ఆర్టీసీ వారు బస్సులను అభ్యర్థుల రాకపోకల సౌకర్యార్థం ఆయా రూట్లలో ఏర్పాటు చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి శాంతలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.రాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు రామకృష్ణరాజు, ఏ.కుమార్, జేఎన్టీయూ తరపున పరిశీలకురాలు విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల టైలరింగ్ శిక్షణా తరగతుల కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



రావులపాలెం,మేజర్న్యూస్ :మహిళలకు ఆసరాగా ఉండేందుకు ఎన్డీయే ప్రభుత్వం వినూత్న పథకాలను ప్రవేశ పెడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా రావులపాలెం గ్రామం రైతు సేవా కేంద్ర భవనంలో ఏర్పాటు చేసిన మహిళల ఉచిత టైలరింగ్ శిక్షణా తరగతు లను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. మహిళలు ఆర్ధికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకినాడ బార్ అసోసియేషన్‌కు ఎయిర్ కండిషన్ యంత్రం బహూకరణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ బార్ అసోసియేషన్కు ఎయిర్ కండిషన్ యంత్రాన్ని బహూకరించారు. అమలాపురం బార్లో న్యాయవాదిగా, ఏపీపీగా పనిచేసిన దివంగత పప్పు శ్యామల శర్మ అనే న్యాయవాది జ్ఞాపకార్థం ఆయన కుమార్తె, ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ కాకినాడ బ్రాంచ్ కార్యదర్శి భానుమతి నూకల, ఆమె భర్త రిటైర్డ్ మెడికల్ ప్రొఫెసర్ డాక్టర్ రామన్న పంతులు కలిసి ఈ యంత్రాన్ని బార్ అసోసియేషన్కు అందజేశారు. కాకినాడ జిల్లా వినియోగదారుల కమిషన్ మెంబెర్ చెక్క సుశీకి బార్ అసోసియే షన్లోని మహిళా న్యాయవాదులు ఉండే వెయిటింగ్ రూమ్కి అవసరం ఉందని అధ్యక్షుడు ఏలూరు సుబ్రహ్మణ్యం తెలపగా వెంటనే ఆమె స్పందించి భానుమతి దృష్టికి తీసుకెళ్లారు. తన తండ్రి న్యాయవాద వృత్తిలో ఉండడంతో ఆమె వెంటనే స్పందించి ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరు సుబ్రహ్మణ్యం, చెక్కపల్లి వీరభద్రరావు (చంటి), బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, మహిళా న్యాయవాదుల సమక్షంలో సోమవారం అందజేశారు. బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ తండ్రి మీద ఉన్న ప్రేమతో వేసవి సమయంలో అడిగిన వెంటనే శీతల యంత్రాన్ని అందజేయడం ఆనందాన్ని కలిగించిందని భానుమతి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భానుమతి దంపతులను కమిటీ సభ్యులు సత్కరించారు.

## డి.కామేశ్వరరావుకి జెఎన్టీయుకె పిహెచ్డి



**కాకినాడ,మేజర్న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు డి.కామేశ్వరరావు సిద్ధాంత వ్యాసం "ఎక్స్పెరిమెంటల్ అండ్ న్యూమరికల్ ఇన్వెస్టిగేషన్స్ ఆఫ్ ఏ సోలార్ పివి ప్యానల్ యూజింగ్ పిసిఎం" జెఎన్టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. డి.కామేశ్వరరావు తన సిద్ధాంత వ్యాసాన్ని తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్లోని మహాత్మా గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజిఐటి) మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.కె.సుధాకర్ రెడ్డి మరియు కాకినాడలోని జెఎన్టియుకె యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.వి.వి.సుబ్బారావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.××

# గోడ కూలిన ఘటనలో మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందజేత





**అమలాపురం, మేజర్ న్యూస్ :** గత ఏప్రియల్ 30వ తేదీ విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం అప్పనవారి చందనోత్సవ కార్యక్రమంలో జరిగిన గోడ కూలిన ప్రమాదంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మరణించారని, ఒక్కొక్కరికి రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియాను మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం వారికి చెక్కులను స్థానిక కొర్లపాటి వారిపాలెం నందు మృతుల ఇంటి వద్ద జిల్లా కలెక్టర్ మరియు స్థానిక శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. వీరి వివరాలు తెలుపుతూ అంబాజీపేట వాస్తవ్యులు పత్తి వీర వెంకట సత్యనారాయణ వ్యవసాయదారుడని వీరి రెండవ కుమారుడు పత్తి దుర్గా స్వామి నాయుడు (33) విశాఖపట్నంలో ప్రైవేట్‌గా ఇంటీరియర్ డెకరేషన్ పనులు చేస్తూ ఉంటారని ఆయన తెలిపారు. స్వామి నాయుడు ఈనెల 30వ తేదీ చందనోత్సవ కార్యక్రమంలో జరిగిన గోడ కూలిన ప్రమాదంలో మరణించారని వీరికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియాగా రూ.25 లక్షలు ప్రకటించిందని వీరి తండ్రి వీర వెంకట సత్యనారాయణ పేరున చెక్కు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వీర వెంకట సత్య నారాయణ పెద్ద కుమారుడు వీర వెంకట శివన్నారాయణ ఎంటెక్ చదివి ప్రైవేట్‌గా ఉద్యోగం చేస్తున్నారన్నారు. వీర వెంకట సత్యనారాయణకు కుమార్తె ధన ఆదిలక్ష్మి కూడా ఉన్నారని ఈమె వివాహితురాలని ఆయన స్పష్టం చేశారు.

ప్రమాదంలో చనిపోయిన రెండవ వ్యక్తి అదే గ్రామానికి చెందిన కుంపట్ల శ్రీనివాసరావు వ్యవసాయదారుడు పెద్ద కుమారుడు కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు అవి వివాహితుడనీ వయస్సు 26 సంవత్సరాలు, హోటల్ మేనేజ్మెంట్ కోర్సు చదివారని, వీరు ఏప్రిల్ 30వ తేదీన చందనోత్సవ కార్యక్రమంలో గోడ కూలిన ఘటనలో మరణించియున్నారన్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించి వీరి తండ్రి కుంపట్ల శ్రీనివాసరావు పేరున ఇవ్వడం జరిగిందని ఆ మేరకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వీరు రెండో కుమారుడు కుంపట్ల ఆదిలక్ష్మీ నారాయణ పదవ తరగతి చదువు తున్నాడన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శాసనసభ్యులు చనిపోయిన వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు. మృతుల కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించి మృతుల చిత్రపటాల వద్ద పుష్పగుచ్చాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మృతుల కుటుంబాలలో ధైర్యాన్ని నింపుతూ అధైర్య పడవద్దని, ప్రభుత్వ పరంగా అండగా నిలిచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి పి.శేఖర్, తహసిల్దార్ సిహెచ్.వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సరోవర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

**- కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి**

**- నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని వినతి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** త్వరలో నిర్వహించనున్న మెగా డీఎస్సీ-2025కు హాజరవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా కోచింగ్ అందించనున్నట్లు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన కాకినాడలో క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహిస్తుందన్నారు. కాకినాడ పార్లమెంట్ పరిధిలో ఆర్థికంగా వెనకబడిన నిరుద్యోగ యువత శిక్షణకు వేలాది రూపాయలు వెచ్చించలేక ఇబ్బందులు పడుతున్నారని, దీని అధిగమించి నిరుద్యోగ యువతను ప్రోత్సహించేందుకు కాకినాడలో ప్రసిద్ధి చెందిన శ్యామ్ ఇనిస్టిట్యూట్ ద్వారా అభ్యర్థులకు ఆన్‌లైన్ ద్వారా మెరుగైన శిక్షణతోపాటు డైలీ టెస్ట్ సిరీస్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. కాకినాడ పార్లమెంట్ పరిధిలోగల నిరుద్యోగ యువత ఈనెల ఏడవ తేదీలోపు గూగుల్ ప్లే స్టోర్ నుండి 'శ్యామ్ ఇనిస్టిట్యూట్ ఆచార్య' యాప్‌ను ఇన్స్టాల్ చేసుకుని తగినన్ని వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మెగా డీఎస్సీకి హాజరవుతున్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు కాకినాడ విద్యుత్ నగర్‌లో క్యాంప్ కార్యాలయంలో సంప్రదించాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కోరారు.

# అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన పౌరసరఫరాల శాఖా మంత్రి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, జె.తిమ్మాపురం, జగ్గంపేట మండలం, కాట్రావులపల్లి గ్రామాలలో ఆదివారం కురిసిన అకాల వర్షానికి కళ్ళాలలో తడిసిన ధాన్యాన్ని, వ్యవసాయ, సహకార శాఖ అధికారులతో కలసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ తోట సుధీర్, కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)తో కలసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి రైతులతో మాట్లాడి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ ఎం.దేవుల నాయక్, వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్‌కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# రామకృష్ణారావుపేట శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** రామకృష్ణారావుపేట శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు కార్యక్రమం చేయడం జరిగినది. కథలు చెప్పడం, కథలు రాయించడం, డ్రాయింగ్, వేమన పద్యాలు మరి యు స్పోకింగ్ ఇంగ్లీష్ కూడా చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమానికి మాస్టర్లు ఎస్వీ రత్నం, ప్రీతి వచ్చారు. కార్యక్రమం నంద్యాల అధికారి రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగినది.

# హై స్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయాలి - ఇంజనీర్ గట్టి



**- 12వ వార్డు విద్యార్థులకు హైస్కూల్ చదువులను దూరం చేయకండి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** డైరీ ఫారం సెంటర్లో ఉన్న ప్రైమరీ పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చాల్సిందిగా (అప్ గ్రేడ్) 12వ వార్డు ప్రజలు విజ్ఞప్తి చేశారని భారతీయ జనతా పార్టీ కాకినాడ అసెంబ్లీ కన్వీనర్ ఇంజనీర్ గట్టి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ ను సభ్యులతో కలిసి ప్రజల ఆకాంక్షను ప్రస్తావిస్తూ ప్రత్యేక వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ ప్రాంతంలో ఉన్నత పాఠశాల లేకపోవడం వల్ల విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంతేకాకుండా చాలామంది చదువు మధ్యలోనే ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యార్థులు దూర ప్రాంతాలలో ఉన్న ఉన్నత పాఠశాలకు పంపడానికి తల్లిదండ్రులు భయపడుతున్నారని వివరించారు. ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని అంతేకాకుండా ఆటోలో వెళ్లడానికి కూడా కొంత ఇబ్బంది పడుతున్నారని వివరించారు. ఈ ప్రాంత విద్యార్థినులు మరియు విద్యార్థులు సాలిపేటలో ఉన్న గర్ల్స్ హై స్కూల్ లేదా ఆనందభారతిలో ఉన్న కార్పొరేషన్ హైస్కూల్ లేదా గోడారిగుంటలో ఉన్న కార్పొరేషన్ హైస్కూల్‌కి వెళ్లాల్సిన పరిస్థితి వస్తోందని పేరెంట్స్ వివరించారని ఆ వినపత్రంలో గట్టి సత్యనారాయణ వివరించారు.

స్కూలుకి వెళ్లేటప్పుడు గానీ వచ్చేటప్పుడు గాని భద్రత లేదని అందుకే తమ పిల్లలను ప్రాథమిక పాఠశాలకే పరిమితం చేసి తరువాత చదువులు నిలిపివేస్తున్నామని పేరెంట్స్ వివరించడం ఆవేదన కలిగించిందన్నారు. స్మార్ట్ సిటీ గా అభివృద్ధి చెందిన కాకినాడ నగరంలో అత్యధిక జనసాంద్ర కలిగిన ప్రాంతంలో ఉన్నత పాఠశాల లేకపోవడం గమనించాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారిని కోరారు.

ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థులను ఉన్నత పాఠశాల చదువులకు దూరం చేయవద్దని ఆయన కోరారు. ఈ అంశాన్ని కాకినాడ అర్బన్ శాసనసభ్యులు కొండబాబు మరియు జిల్లా అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నానని 12వ వార్డు ప్రజలకు వివరించినట్లు సత్యనారాయణ పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి కాకినాడ సిటీ కో కన్వీనర్ కొండేటి గంగాధర్ దొడ్డి, వీరేంద్ర, చెక్క రమేష్, చిట్టిబాబు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# తెల్ల రేషన్ కార్డులు తనఖా పెట్టినా, బియ్యం అమ్మినా, కొన్నా క్రిమినల్ కేసులు

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీల తెల్ల రేషన్ కార్డుల లబ్ధిదారులు ఎవరైనా తనక పెట్టినా, ఎవరైనా తనకబట్టిన రేషన్ బియ్యం అమ్మి న రేషన్ బియ్యం కొన్న అటువంటి వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు ప్రతి నెల తెల్ల రేషన్ కార్డులు ఉన్నవారికి రేషన్ బియ్యం ఇండ్ల దగ్గరే పంపిణీ చేయడం జరుగుతుందని అదేవిధంగా కొంతమంది రేషన్ బియ్యం అమ్మివేస్తున్నారని మా దృష్టికి రావడం జరిగిందని ఇకనుండి ఎవరైనా రేషన్ బియ్యం అమ్మినా, ఎవరైనా కొన్నా వారిపై క్రిమినల్ కేసులు బనాయించి రేషన్ కార్డు రద్దు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా మరి కొంతమంది తెల్ల రేషన్ కార్డులు ఇతరులకు తనఖా పెట్టుచున్నారని మా దృష్టికి రావడం జరిగిందని ఇకనుండి ఎవరైనా తెల్ల రేషన్ కార్డులు తనఖా బెట్టినా అదేవిధంగా తనక తీసుకున్నా వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఇకనుండి ఆఫ్లైన్ తీసివేయడం జరుగుతుందని అదేవిధంగా ఆన్లైన్లోలోనే రేషన్ ప్రతి నెల పంపిణీ చేయడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.

# ఐటీడీఏ గ్రీవెన్స్‌లో సమస్యలపై వినతులు



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమం రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, ఐటీడీఏ ఏపీవో జనరల్ డి.ఎన్.వి.రమణ, రంపచోడవరం తాసిల్దార్ పి.రామకృష్ణ నిర్వహించారు. ఈసందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈవారం 34 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిశీలించి దరఖాస్తుదారుల అర్హతలనుబట్టిసమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి గ్రామం నుండి ఓయడ గ్రామం మీదుగా బోరుగుపల్లి గ్రామం వరకు సుమారు 6 కిలోమీటర్లకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయుటకు సంవత్సరం క్రితం మెటల్ వేయడం జరిగిందని మధ్యలో ఆపివేసిన రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డు పూర్తి చేయాలని కనిగిరి దుర్గాప్రసాద్, సోముల చిన్నబ్బాయి, నాగులపల్లి కూసరాజు దరఖాస్తు సమర్పించారు. మారేడుమిల్లి మండలం కుట్రవాడ గ్రామంలో శ్రీసత్యసాయి వాటర్ వర్క్సులో పనిచేయుచున్న 35 మందికి 24 నెలల నుండి వేతనాలు చెల్లించుటలేదని వెంటనే 24 నెలలకు సంబంధించిన వేతనాలు మంజూరుచేయాలని చవలం రాంబాబు,బొరగదాసు, యస్.బాలరాజు దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం పందిరిమామిడి జంక్షన్ నుండి వై.రామవరం మండలం చవిటి దిబ్బలు గ్రామముల మధ్యలో మూడు మండలాలకు సంబంధించిన 130 గ్రామాల ప్రజలు రాకపోకలకు సంబంధించిన మధ్యలో ఆపివేసిన పది కిలోమీటర్ల రోడ్డు పనులు వెంటనే ప్రారంభించి పది కిలోమీటర్ రోడ్డు పూర్తి చేయాలని రంపచోడవరం మండలం మడిచర్ల పీసా గ్రామ సభ ఉపాధ్యక్షులు చిలకల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ చిలకల సత్యనారాయణ, చిలకల ముత్యాలరావు దరఖాస్తు సమర్పించారు. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని పాలగడ్డ గ్రామం నుండి బొడ్డగండి గ్రామం వరకు సుమారు ఏడు కిలోమీటర్లకు మెటల్ రోడ్డు, సిసి రోడ్ ఏర్పాటు చేయుటకు మెటల్ వేయడం జరిగిందని వెంటనే రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డు పూర్తి చేయాలని సరంకోట అబ్బాయిరెడ్డి,నైనిపండయ్య దరఖాస్తు సమర్పించారు. మారేడుమిల్లి మండలం లోని ఉత్తలూరు గ్రామానికి 4 కిలోమీటర్లకు రోడ్డు, మినీ అంగన్వాడి, త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు పల్లాల కృష్ణారెడ్డి, ఉత్తలూరు గ్రామ ప్రజలు దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ యం.రుక్మాండయ్య, రంపచోడవరం పశు సంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు, డిఎల్‌డివో కె.కోటేశ్వరరావు, ఉపాధి హామీ పథకం ఏపీడి జి.శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, గాబ్రియల్, రవికుమార్, జిసిసి డివిజనల్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు, ఎంపీడీవో యస్. శ్రీనివాస రావు దొర,డిఎల్‌పిఓపద్మ,సిడిపిఓ సంధ్యారాణి,పిఏఓ ఎల్.రాంబాబు, ఏడిఏ సిహెచ్.కె.వి.చౌదరి, కే.సావిత్రి, వెలుగు డిపిఎం అపర్ణ, ఏయంఓ విజయభాస్కర్, డిప్యూటీ తాసిల్దారు త్రిమూర్తులు, శ్రీధర్,వి. రవీంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, పి.వెంకటరమణ, చైతన్య, సుబ్బారావు, మల్లికార్జున రావు, శ్రీనివాసరావు, డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, డిడి ఆఫీస్ సూపరిండెంట్ బి.కిషోర్, మలేరియా కోఆర్డినేటర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 6 అర్జీలు





**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 6 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఏఓ మాధవ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైథిలి, ప్రధానోపాధ్యా యులు బి.జె.రవీంద్ర, మున్సిపల్ సిబ్బంది దవులూరి రాజారావు, హౌసింగ్ ఏఇ రవిశంకర్, హెచ్.డబ్ల్యూ. ఓలు ఉమాదేవి, అబ్బులు, ఐసిడిఎస్ సిబ్బంది రమణమ్మ, డివిజన్ లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా పెద్దాపురం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి ఒక అర్జీ వచ్చినట్లు కమీషనర్ పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది టిపిఓ ఫణికుమార్, ఆర్ఐ గంగాధరరావు, ఇన్‌చార్జి మేనేజర్ వెంకటలక్ష్మి, సుబ్రహ్మణ్యం, సుజాత, తదితరులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# సరస్వతి నదీ పుష్కారాలలో ప్రతినిత్యం అన్నదానం

**– నిత్యావసర సరుకులతో బయలుదేరిన లారీ**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** బద్రీనాధ్ మే 15వతేదీ నుండి ప్రారంభంకానున్న సరస్వతి నదీ పుష్కారాలలో అన్నదానమహాజయంకు దాతల సహకారం తో సేకరించిన నిత్యావపర సరుకుల లారీ కాకినాడ నుండి బయలుదేరింది. శ్రీకంఠ బాలాజీ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానిక కాకినాడ నుండి బద్రీనాథ్‌కు లారీ ద్వారా నిత్యావసర సరుకులను తరలించే కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న అతిధులకు శ్రీకంఠ బాలాజీ కండువాలు వేసి స్వాగతం పలికారు. శ్రీ కంఠబాలాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకంఠబాలాజీ, ధనసాగర్ ప్రసాద్, పాడిశెట్టి సుబ్రహ్మణ్యంలు కొబ్బరి కాయలు కొట్టి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కరప మండలం విశ్రాంత తహశీల్దార్ నందిపాటి సత్యనారాయణ ముఖ్యఅతిధిగా పాల్గొని జెండా ఊపిగా కార్యక్రమాన్ని ప్రారంబించారు.

ఈసందర్భంగా శ్రీకంఠబాలాజీ మాట్లాడుతూ బద్రీనాధ్ ఈనెల 15వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరిగే సరస్వతి నదీ పుష్కారాలలో ప్రతినిత్యం అన్నదానం చేయనున్నట్లు చెప్పారు. ధనసాగర్ ప్రసాద్ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి ధన, వస్తురూపంలో విరాళాలు అందించి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ శిష్ఠల, నేతి నాగేశ్వరరావు, సోడిశెట్టి పద్దరాజు, వి.వి.వర్మ, చిట్టూరి వరప్రసాద్, పొన్నగంటి సత్యనారాయణ, తమ్మనబోయిన ఏడుకొండలు, పబ్బినేడి శ్రీనివాస్, జంపన సుబ్రహ్మణ్యం రాజు, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆధార్ నమోదుపై దృష్టి పెట్టాలి - ఎంపిడిఓ



**అల్లవరం,మేజర్‌న్యూస్ :** మండలంలో సోమవారం నుండి నిర్వహిస్తున్న ప్రత్యేక ఆధార్ నమోదు క్యాంప్ లను గోడితిప్ప, గోడి గ్రామాల్లో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బందికి గ్రామాల్లో 0-6 వయస్సు పిల్లల ఆధార్ నమోదుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, బర్త్ సర్టిఫికెట్ ఉన్న అందరికీ చైల్డ్ ఆధార్ నమోదు చేయాలని ఆదేశించారు. ఈ క్యాంపుల గురించి గ్రామాల్లో ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, డిఏలు లోవరాజు, సుభాషిణి, మీనా కుమారి, సూర్యలక్ష్మి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మే 6,7,8 తేదీలలో బైబిల్ మిషన్ మహాసభలు

**– రెవ. డా.జి.ఆర్.ఇమ్మానుయేలు రాజ్, శ్రీమతి జ్యోతిపుష్ప, పాస్టర్ జి.జాన్‌మోజెస్ దాస్**



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో స్థానిక స్వర్ణ దేవాలయం స్వస్థత శాలలో మే 6,7,8 (మంగళ, బుధ, గురు) లలో బైబిల్ మిషన్ స్వర్ణదేవాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు, రాత్రి 6 నుండి 10 గంటల వరకు బైబిల్ మిషన్ మహాసభలు నిర్వహించబడునని, బైబిల్ మిషన్ జాయింట్ సెక్రటరీ రెవ.డా.జి.ఆర్.ఇమ్మానుయేల్ రాజ్, శ్రీమతి జ్యోతిపుష్ప, పాస్టర్ జి.జాన్‌మోజెస్‌దాస్‌లు తెలిపారు. సోమవారం వారు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఈ మహాసభలకు వాక్యోపదేశకులుగా రెవ.బి.శామ్యూల్ క్రిస్టోఫర్ (బైబిల్ మిషన్ గవర్నింగ్ బాడీ మెంబర్, జగ్గంపేట), రెవ వై.వినోద్ బాబు (బైబిల్ మిషన్ గవర్నింగ్ బాడీ మెంబర్, హైదరాబాద్), రెవ.కె.కరుణానిధి (బైబిల్ మిషన్ గవర్నింగ్ బాడీ మెంబర్, రమణక్కపేట), రెవ.జి.సత్యానందరావు (బైబిల్ మిషన్ ప్రార్ధన కమిటి, వేములూరు), రెవ.ఎన్.శాంతిరాజు (బైబిల్ మిషన్, రామచంద్రపురం), రెవ.ఎం. మహిమారావు (బైబిల్ మిషన్ తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్) లు పాల్గొననున్నారని వారు తెలిపారు. రోగుల కొరకు స్వస్థత ప్రార్ధనలు చేయబడునని, అందరూ ఆహ్వానితులేనని, ఉచిత భోజన వసతి కలదని, బైబిల్ మిషన్ జాయింట్ సెక్రటరీ రెవ.డా.జి. ఆర్.ఇమ్మానుయేల్ రాజ్, శ్రీమతి జ్యోతిపుష్ప, పాస్టర్ జి.జాన్‌మోజెస్‌దాస్‌లు తెలిపారు.

## విద్యార్ధులకు ప్రత్యేక తరగతులు





**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** విద్యాశాఖ సూచనల మేరకు డిఇఓ పి.రమేష్, డివైఇఓ ఇ.ప్రభాకరశర్మ ఆదేశాల మేరకు ఎంఇఓ వి.ఆర్.కె.చౌదరిల పర్యవేక్షణలో పెద్దాపురం పట్టణ, మండలంలో ప్రభుత్వ హైస్కూల్స్‌లలో 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించని విద్యార్ధులకు ప్రభుత్వ హైస్కూల్స్‌లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ప్రతీరోజు ఉదయం 8 గంటల నుంచి 11.45 ని.ల వరకు షెడ్యూల్ ననుసరించి ఉపాధ్యాయులు సంబంధిత సబ్జెక్టుల పాఠ్యాంశాలను బోధిస్తున్నారు. పట్టణంలోని జెఎన్ఎం మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం కె.శ్రీదేవి, గరల్స్ హైస్కూల్ హెచ్ఎం బి.జె.రవీంద్రల ఆధ్వర్యంలో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు.

## సంఘజీవులం సమాజసేవకులం మనం భారతీయులం : ప్రొఫెసర్ సి ఎస్ ఆర్ కె ప్రసాద్

**– యూత్ రెడ్ క్రాస్ శిబిర ముగింపు సభలో ప్రసంగించిన జేఎన్టీయూ కాకినాడ వైస్ ఛాన్సలర్**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ మరియు కాకినాడ శాఖ వారిచే యూత్ రెడ్ క్రాస్ రాష్ట్రస్థాయి శిక్షణా శిబిర ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నాలుగు రోజుల రాష్ట్ర స్థాయి సదస్సు ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రెడ్ క్రాస్ రాష్ట్ర ఛైర్మన్ వై డి రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా యూత్ రెడ్ క్రాస్ స్టేట్ క్యాంప్ నిర్వహించామని అన్నారు. నేర్చుకున్న విషయాలను సమాజ సేవకై వినియోగించాలని పిలుపునిచ్చారు. తదుపరి చిత్తూరు కోఆర్డినేటర్ వి చిరంజీవి క్యాంప్ రిపోర్టును తెలిపారు. ప్రత్యేక అతిధిగా విచ్చేసిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్యాంపును తమ కళాశాలలో నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ క్యాంపు ద్వారా విద్యార్థులు తెలుసుకున్న విషయాలను తమ వ్యక్తిగత మరియు సమాజ శ్రేయస్సుకు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేఎన్టీయూ కాకినాడ ఉపకులపతి ప్రొఫెసర్ సి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఐ ఆర్ సి ఎస్ గొప్ప లీడర్స్ ను తయారు చేస్తుందని అన్నారు. ఈ శిక్షణలో పాల్గొన్న విద్యార్థులను చూస్తుంటే ఆనందంగా ఉందని మంచి కమ్యూనికేషన్ ఉందని అన్నారు. పూర్వీకులు ప్రకృతిని ప్రేమించారని పాడు చేయలేదని తెలిపారు. భారతీయులు సంఘ సేవకు, సమాజ శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. ఆచార్యులు కూడా మన సంస్కృతి వైపు అడుగులు వేస్తున్నారని అన్నారు. ప్రకృతి పరిరక్షణ, సమాజ సేవలో రెడ్ క్రాస్ వాలంటీర్లు ముందు ఉండడం హర్షించదగ్గ విషయమని అన్నారు. అనంతరం వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వాలంటీర్స్ తమకు ఆతిథ్యం ఇచ్చిన ఆదిత్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ శిబిరానికి విచ్చేసి తమ అమూల్యమైన సందేశాన్ని విద్యార్థులకు అందించిన శిక్షకులకు కాకినాడ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ , డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి, సెక్రటరీ కె శివకుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కరుణ, ఐఆర్సిఎస్ సభ్యులు జి శివరామకృష్ణ, నోడల్ ఆఫీసర్ తేజేశ్వరరావు, కోఆర్డినేటర్లు ఎస్ దుర్గా దేవి, ఎస్ సత్యనారాయణ, ఎస్ మల్లేశ్వరరావు, వి చిరంజీవి, వి నాగరాజు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## జిమ్ స్టార్స్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో జిమ్ స్టార్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటును రంపచోడవరం డిఎస్పీ జి.సాయి ప్రశాంత్ సోమవారం ప్రారంభించారు. రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ను డిఎస్పీ సాయి ప్రశాంత్ టాస్ వేసి మొదటి క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని, డిఎస్పీ కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ రన్నర్స్ ప్రైజ్ మనీ జనసేన పార్టీ తరుపున ప్రకటించడం జరిగింది.అరకు పార్లమెంట్ ఇంచార్జ్ వంపూరి గంగులయ్య గారు కూడా తనవంతు సాయం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన రంపచోడ వరం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కుర్ల రాజశేఖర్ రెడ్డి, ఉమ్మడి తూర్పు గోదావరి లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కాకి స్వామి, రంపచోడవరం మండల అధ్యక్షులు పి ఆర్ పి శ్రీను, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి నర్ని ఎర్రయ్య, పార్టీ సీనియర్ నాయకులు రాగాల సురేష్, పండా పోతురాజు, వీర మహిళలు పండా వరలక్ష్మి, విశాలాక్షి, మాజీ సర్పంచ్ వై నిరంజనీ దేవి, శివ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్జీలపై సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా వివిధ సమస్యల పరిష్కారం కోరకు ప్రజల నుండి అందిన అర్జీలపై సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలను త్వరితగతిన అందించాలని జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాలులో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, ట్రైనీ కలెక్టర్ జె.మనిషా, హౌసింగ్ పిడి ఎన్.వి.వి.సత్యనారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామలక్ష్మి, సిపిఓ త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాసరావులతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఆయన సావధానంగా ఆలకించి, వారి అర్జీలపై సత్వర పరిష్కారం అందించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానంగా రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, ఆక్రమణల తొలగింపు, ఉపాధి కల్పన, సదరమ్ సర్టిఫికేట్లు జారీ తదితర వ్యక్తిగత సమస్యలతో పాటు, ఆయా ఆవాసాల్లో ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై ప్రజల నుండి 351 అర్జీలు అందగా వాటన్నిటినీ పిజిఆర్ఎస్ పోర్టల్‌లో ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేసి, అర్జీదారులకు రశీదులు అందజేసారు. ప్రజల నుండి అందిన ప్రతి అర్జీని నిర్దిష్ట కాలపరిమితిలోపు నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారాలను అందించాలని డిఆర్ఓ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టర్ కార్యాలయ సెక్షన్ సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.


## మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే సత్యానందరావు




**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరయ్యారు. సమావేశంలో లేవనెత్తిన సమస్యలపై చర్చించి పరిష్కరించాలని ఎమ్మెల్యే సత్యానందరావు అధికారులకు ఆదేశించారు.

# అన్నవరప్పాడు వెంకన్న కల్యాణమహోత్సవాలు మే 8వ తేదీ నుండి12వ తేదీ వరకు

**– ఉత్సవాలు జరిగే ఐదు రోజులు ఉచిత అన్న ప్రసాద వితరణ**
**– ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ**




**పెరవలి, మేజర్ న్యూస్ :** అన్నవరప్పాడు గ్రామంలో 16వ నెంబర్ జాతీయ రహదారి ప్రక్కన వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవాలు మే 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆలయ కార్య నిర్వహణ అధికారి మీసాల రాధాకృష్ణ మేజర్ న్యూస్‌కు తెలియజేశారు. మే 5వ తేదీ సోమవారం మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ ఈ ఐదు రోజులు ఎదుర్కోలు ఉత్సవం, కల్యాణ మహోత్సవం, సుదర్శన హోమం, సదస్యం, తులసి బృందార్చన, సామూహిక కుంకుమార్చన, చక్రస్నానం, శ్రీ పుష్ప ఉత్సవ కార్యక్రమాల నిర్వహించుటకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఆలయంలో పందిరిలు నిర్మాణం, లైటింగ్ ఏర్పాట్లు, పూల అలంకరణ తదితర ఏర్పాట్లు కూడా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని అన్నారు.

ఉత్సవాలకు స్వామివారిని దర్శించుకునేం దుకు వచ్చే భక్తులకు ఉత్సవాలు జరిగే ఐదు రోజులు నిరంతరం అన్నదాన కార్యక్రమం ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహిస్తామని ఆయన అన్నారు. భక్తులకు సౌకర్యవంతమైనటువంటి దర్శన ఏర్పాట్లు చేస్తున్నామని వేసవి దృష్ట్యా చలివేంద్రం ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. దాతలు, భక్తుల సహాయ సహకారాలతో ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. స్వామివారి కల్యాణ మహోత్సవాలు జరిగే ఐదు రోజులు సాయంత్రం కోలాటం, నృత్యం మరియు కూచిపూడి, భరతనాట్య కార్యక్రమాలను శాస్త్రయుక్తంగా నిర్వహిస్తామని అన్నారు. భక్తులందరూ కూడా ఈ ఐదు రోజులు కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలను తిలకించి స్వామివారి కృపా కటాక్షము పొందవలసిందిగా ఆయన కోరారు.

## కేంద్ర కారాగారాన్ని సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీలక్ష్మి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సోమవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీలక్ష్మి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారాన్ని సందర్శించారు. ఆహార ప్రమాణాలు మరియు ఇతర సదుపాయాలను పరిశీలించారు. కారాగారంలోని ఖైదీలతో మరియు ఖైదీల కుటుంబ సభ్యుల తో మాట్లాడారు. వారి తరపున ఉచితంగా వాదించేందుకు న్యాయవాదులు కావాలన్నా, బెయిల్ పిటీషన్లు, పై కోర్టుల్లో అప్పీలు వెయ్యాలన్నా, మరే ఇతర న్యాయ సహాయం కావాలన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సహకరిస్తుందని తెలిపారు. ఇందుకోసం సంస్థ నియమించిన పారా లీగల్ వాలంటీర్ల ద్వారా తమ అర్జీలను అందించాలని అన్నారు. ముద్దాయిలు, ఖైదీల గురించి పనిచేస్తున్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సేవలను వినియోగించుకోవాలన్నారు.

# రైతులకు అండగా నిలుద్దాం

## మిల్లర్లు, అధికారులతో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మిల్లర్లు, అధికారులను కోరారు.

సోమవారం సాయంత్రం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ, బిఆర్ అంబేత్కర్–కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల ప్రజాప్రతినిధులు, జాయింట్ కలెక్టర్లు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి రైతుల నుండి రబీ ధాన్యం సేకరణలో ఎదురౌతున్న సమస్యలపై సమీక్షించి ఆదేశించారు. సమావేశాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ప్రారంభించి ఆదివారం కురిసిన వర్షాల వల్ల ధాన్యం తడిసి రైతులు ఆందోళన చెందుతున్న అంశాలను మంత్రికి వివరించారు. అనంతరం మూడు జిల్లా జాయింట్ కలెక్టర్లు ఇప్పటి వరకూ తమతమ జిల్లాలో రబీ ధాన్యం సేకరణ ప్రగతిని వివరించగా, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులు, మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయా జిల్లాల ఎమ్మెల్యేలు మంత్రికి వివరించారు. ముందుగా కాకినాడ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రగతిని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా వివరించినపుడు, ట్రాన్స్ పోర్ట్ కొరకు ఉపయోగించే ట్రైలర్ల సర్టిఫికేషన్ కు తీవ్ర జాప్యం జరుగుతోందని ఎమ్మెల్యేలు తెలియజేయగా, రవాణా శాఖ అధికారలతో చర్చించి పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల ధాన్యానికి కూడా మద్దతు రేటు ప్రకారం పరిహారం అందించాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మంత్రిని కోరారు. బొండాలు రకం బాయిల్డ్ రైస్ సేకరణకు ఎఫ్.సిఐ. పర్మిషన్ కోసం కోరామని, పర్మిషన్ వచ్చే లోపు కొనుగోళ్లు కొనసాగించాలని పౌర సరఫరాల సంస్థ ఎండి డా.మనజీర్ జిలాని సామూల్ మిల్లర్లను కోరారు. రైతుల నుండి ఎంత ధాన్యమైనా కొనడానికి సిద్దంగా ఉన్నామన మిల్లరు తెలియజేస్తూ, ఎప్.సి.ఐ లో మాన్యుయల్ గ్రెయిన్ ఎనాలసిస్ వల్ల రిజెక్షన్ ఎక్కువగా ఉంటున్నందున ఆటోమేటిక్ అనాలసిస్ అమలు చేసేలా చూడాలి కోరారు. అలాగో మిల్లర్లకు డెయిలీ టార్గెట్ విధానాన్ని సడలించాలని కోరారు. బిఆర్ అంబేత్కర్–కోనసీమ జిల్లా సమీక్షలో వివిధ మండలాల్లో పంట కోతల సమయాల్లో తేడాలు ఉన్నందున రైతుసేవా కేంద్రాల టార్గెట్ లను అడ్జస్ట్ చేయాలని కొత్తపేట ఎమ్మెల్యేక బండారు సత్యానందరావు కోరగా, గతంలోఉమ్మడి జిల్లాలో కొనుగోళ్లు నిర్వహించిన డ్వాక్రా సంఘాలకు పెండింగ్ ఉన్న సుమారు 16.75 లక్షల కమీషన్ మొత్తం చెల్లింపుకు మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు కోరారు. తూర్పుగోదావరి జిల్లా సమీక్షలో మూడు ప్రోజెక్ట్ ల క్రింద పంటలు సాగవుతునన గోకవరం మండంలో రైస్ మిల్లలు లేవని, అందువల్ల ప్రభుత్వ పరంగా కొనుగోళ్లకు ప్రత్యేక ఏర్పాటు చేయాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోరారు. పెదపూడి మండలం రైతుల ధాన్యాన్ని సమీపంలో ఉన్న బిక్కవోలు మండలం రైస్ మిల్లులకు కాకుండా కాకినాడ జిల్లాలోని మిల్లులకు టై అప్ చేయడం వల్ల రైతులు రవాణా సమస్య ఎదుర్కొంటున్నారని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మంత్రి దృష్టికి తెచ్చారు. అలాగే సియంఆర్ బ్యాంకు గ్యారెంటీనీ 1:1 కాకుండా 1:2 నిష్పత్తికి మార్చాలని అన్ని జిల్లాల మిల్లర్లు కోరారు.

సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఎన్నడూ లేని లేని రీతిలో గడచిన 9 నెలల్లో 49.45 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేసి 11,400 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 24 గంటల్లో జమచేయడం జరిగిందన్నారు. అకాల వర్షాల వల్ల రైతులకు నష్టపోకుండా తడిసి ధాన్యం అంతా కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యం నిమ్ము 22 శాతం వరకూ ఉన్నా కొనుగోళ్లు జరపాలని అధికారులకు ఆయన ఆదేశించారు. వర్షాల వల్ల ప్రభావితమైన పంటల ఎన్యూమరేషన్ ప్రక్రియ వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్లను అదేశించామని ఆయన తెలిపారు. రైతులతో పాటు మిల్లర్ల హితం కూడా ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుందని, రైతులకు అండగా నిలిచే ప్రభుత్వ కృషిలో మిల్లర్లు పూర్తి సహకారం అందించాలని మంత్రి కోరారు. ఎమ్మెల్యేల సూచన, మిల్లర్ల కోరిక మేరకు అన్ని జిల్లాల్లో ఇకపై బ్యాంకు గ్యారంటీనీ ప్రమాణికంగా 1:2 గా అమలు చేస్తామని తెలియజేశారు.

అలాగే మూడు జిల్లాల్లో సియంఆర్ టార్గెట్‌ను అదనంగా పెంచామని, కాకినాడ జిల్లాకు 50 వేల టన్నులు బొండార రకం, బిఆర్ కోనసీమ జిల్లాకు లక్ష టన్నులు, తూర్పు గోదావరి జిల్లాకు ఇప్పటికే పెంచిన 30 వేలకు అదనంగా మరో 50 వేలు టార్గెట్ లన్ పెంచుతున్నామని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మీడియా సమావేశం నిర్వహించి సమావేశంలో చర్చించిన అంశాలను మీడియా ప్రతినిధులకు వివరించారు.

ఈ సమావేశంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు పంతం నానాజీ, దాట్ల సుబ్బరాజు, వనమాడి కొండబాబు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి, బిఆర్ఏ–కోనసీమ జిల్లా జెసి టి.నిశాంతి, తూగో జిల్లా జేసి ఎస్.చినరాముడు, మూడు జిల్లాల రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నున్నరామకృష్ణ (కాకినాడ), కర్రి వెంకటరెడ్డి (తూగో), సిహెచ్విివివిఎస్ఎస్ చచౌదరి (బిఆర్ఏ–కేఎస్), పౌరసరఫరాల సంస్థల జిల్లా మేనేజర్లు, పౌరసరఫరాల అధికారులు, మిల్లర్లు పాల్గొన్నారు.

# రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలి

**– 30వ సారి రక్తదానం చేయడం ఆనందంగా ఉంది**

**– జాతీయ పర్యావరణ మిత్ర గంగాధర్**

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో వేసవి దృష్ట్యా బ్లడ్ బ్యాంకు లలో రక్తం నిధులు కొరత నివారణ కొరకు ప్రత్యేక రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పర్యావరణ మిత్ర, పెదబ్రహ్మదేవం శ్రీ శారద రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు తోటకూర గంగాధర్ పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. తాను 30వ సారి రక్తదానం చేయడం ఆనందంగా ఉంది అని తెలిపారు.

రక్తం ఇచ్చిన తర్వాత నీరసం వస్తుందని శక్తి తగ్గిపోతుంది అని అనవసర అపోహలు చెంది రక్తదానం చేయడానికి వెనుకంజ వేస్తున్నారని కావున ప్రతీ ఒక్కరూ సంవత్సరంలో కనీసం రెండు పర్యాయాలు నిస్సందేహంగా రక్తదానం చేయవచ్చు అని సూచించారు. 30 సార్లు రక్తదానం చేయడం అభినందనీయం అని ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి, రిజిస్ట్రార్ డా జి సురేష్, గ్రంథాలయ అధిపతి కె అశోక్ కుమార్ గంగాధర్‌కు అభినందనలు తెలియజేశారు.



# భోగాపురం గ్రామంలో ఉపాధి పనులు కల్పించండి

**– మాజీ ఎమ్మెల్యే వర్మను కోరిన భోగాపురం గ్రామస్తులు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** బోగాపురం గ్రామంలో ఉఫాది పనులు కల్పించడం లేదని గ్రామస్తులు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ కు ఫిర్యాదు చేశారు. భోగాపురం గ్రామంలో దళితులకు ఉపాధి పనులు కల్పించమని అధికారులను కోరారు. ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోడీ సారధ్యంలో దళితులకు ఎట్టి పరిస్థితుల్లో నూరు శాతం ఉపాధి పనులు కల్పించాలని, అన్ని వర్ణాలకు ఉపాధి పనులు కల్పించవలసిన బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. భోగాపురం గ్రామంలో నూటికి నూరు శాతం ఎంతమందైతే పనికి వెళ్తారో అంత మందికి వయసుతో నిమిత్తం లేకుండా పనులు కల్పించి బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దళిత పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పాడా కార్యాలయంలో ఫిర్యాదు

**– సమస్యలు పరిష్కరించాలని కోరిన టీడీపీ కౌన్సిలర్ పి.అన్నపూర్ణ**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం పట్టణం 18వ వార్డు మరియు ఇతర ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలంటూ 18 వ వార్డు టీడీపీ కౌన్సిలర్ పంపన బోయిన అన్నపూర్ణ పి జె ఆర్ ఎస్ కార్యక్రమంలో సోమవారం ఫిర్యాదు చేశారు. పిఠాపురం పట్టణం 18 వ వార్డు దాసరి వారి వీధిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, స్థానిక గుట్ల వీధి ప్రాంతంలో వెలగని వీధి దీపాల సమస్యను పరిష్కరించాలని, పిఠాపురం పట్టణంలోని తిమ్మరాజు వారి వీధి, దాసరి వారి వీధులలో వేలాడుతున్న విద్యుత్ వైర్లు సరిచేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, కుంతీ మాధవ స్వామి ఆర్చ్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ఆర్చ్ వద్ద మలుపులో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నుండి ప్రజల్ని రక్షించాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.

# పిఠాపురం పీజీఆర్ఎస్‌కు 64 అర్జీలు

**– పాడా పీడి ఎ.చైత్రవర్షిణి**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** సోమవారం పిఠాపురం డెవలప్మెంట్ అథారిటీ (పాడా) కార్యాలయంలో నిర్వహించిన పీజేఆర్ఎస్ కార్యక్రమానికి 64 ఆర్జీలు వచ్చినట్టు పాడా డైరెక్టర్ ఏ.చైత్ర వర్షిణి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. పిఠాపురం స్థానిక పాడా కార్యాలయం నందు ఉదయం 10 గంటల నుండి... మొత్తం 64 అర్జీ లు రాగా...వాటిలో రెవిన్యూ – 16, మునిసిపాలిటీ–24, ఇతరములు –24 వచ్చినవన్నారు. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ పీజిఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పీసా గ్రామసభ కొరకు సమావేశం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని చెరువు కొమ్ము పాలెం గ్రామ సచివాలయంలో ఈనెల 7న నిర్వహించనున్న పీసా కమిటీ కొరకు సమావేశం నిర్వహించడం జరిగింది. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో జరిగినసమావేశంలో తాసిల్దర్ సత్యనారాయణ, ఎంపీడీవో యాదగిరేశ్వరరావు, ఎస్ ఐ నరసింహ మూర్తి, డిటి కరీముల్లా, జనసేన నాయకులు సత్యనారాయణ, అమీనాబాద్, జడ్డంగి, చెరుకుంపాలెం సచివాలయ సిబ్బంది ఉన్నారు. అలానే మండల స్థాయి ఎంకరేజ్మెంట్ ల్యాండ్ నియంత్రణ కమిటీ సమావేశం జరిగింది.

# ఈనెల 7న మీసాల స్వామి వార్షిక దివ్య కళ్యాణం



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవం ఈనెల ఏడవ తేదీ బుధవారం నుండి 13వ తేదీ మంగళవారం వరకు జరుగుచున్నవి అన్నవరం దేవస్థానం చైర్మన్ ఐ వి రోహిత్ ఈవో వీర్ల సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు దివ్య కళ్యాణం గురించి సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు మండలంలోని వివిధ గ్రామాల్లో భక్తులకి తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ స్వామివారి కల్యాణానికి అందరూ రావాలని స్వామివారికి 7.5.25 బుధవారం. సాయంత్రం.4. గంటల నుండిస్వామి అమ్మవారిని,పెళ్ళికొడుకు పెళ్ళి కుమార్తె ముత్తయిదులు పసుపు దంచడం తదితర కార్యక్రమాల్లో పాల్గొన్న స్వామి అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని తర్వాత రోజు 8.5.25 గురువారం రాత్రి 9.00 గంట నుండి స్వామివారి కళ్యాణం పాల్గొని స్వామివారి ఆశీస్సులతో పాటు దేవస్థానంవారు తీర్థ ప్రసాదాలు, తలంబ్రాలు స్వీకరించవలసిందిగా ఆయన తెలిపారు.

11.5.25 ఆదివారం నాడు సాయంత్రం 4 గంటల నుండి కొండ దిగువున స్వామివారి రథోత్సవంలో భక్తులు పాల్గొనాలని. 13.5.25.మంగళ వారం నాడు రాత్రి 7.30 నిత్యకళ్యాణ మండపంలో స్వామివారు పుష్పయోగ మహోత్సవం జరుగుతుంది అన్నారు. మహిళా భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలతొ పాటు జాకెట్ ముక్క పసుపు కుంకు తీసుకోవాలని ఆయన తెలిపారు.స్వామివారికి జరిగే ప్రతి కార్యక్రమం స్వామివారి చకస్థానం స్వామి వారి కొండ దిగువన జరిగే స్వామివారి సేవలో భక్తులందరూ స్వామివారి సేవ చేసుకోవాలని ఆయన కోరారు.

# పంట నష్ట పోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**– పిఠాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథ్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొని ఆ రైతులను ఆదుకోవాలని పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వంగా గీత కోరారు. పిఠాపురం నియోజవర్గంలో పలు ప్రాంతాల్లో పర్యటించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా వంగా గీతా విశ్వనాథ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు లేక, వరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, పండించిన పంటకు గిట్టుబాటుధర లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ధాన్యం మద్దతు ధర, ధాన్యం సేకరణ విషయంలో కాలయాపన వలన అకాల వర్షం కూడా రైతాంగాన్ని మరింత నష్టపరిచిందని, పిఠాపురం నియోజక వర్గంలో వర్షం కారణంగా రైతులు, కౌలు రైతులకు పంట తడిచి సుమారు 530 మెట్రిక్ టన్నులు ధాన్యం కు నష్టం సంభవించిందని, మామిడి, అరటి మరియు ఇతర రైతులు కూడా కష్టాలలో ఉన్నారన్నారు. పిఠాపురం మండలం విరవాడ గ్రామంలో పెద్ద పెండలం రైతులు పండించిన పంటకు మార్కెట్ మరియు అమ్మకం రేటులో ఇబ్బందులకు కారణంగా తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలని కోరుతున్నామన్నారు.

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన అధికారులు



**పిఠాపురం,మేజర్న్యూస్ :** పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి.స్వాతి, పిఠాపురం మండల వ్యవసాయ అధికారి అచ్యుతరావు మండలంలోని పలు గ్రామాలు సందర్శించి కళ్లాలలోని తడిచిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులకు సలహాలు సూచనలు తగు సూచనలు అందించినట్లు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

ధాన్యపు రాసులలో క్రింది 2-3 అంగుళాల పరిధిలో బాగా తడిచిపోయిన ధాన్యాన్ని మరియు పైనున్న ధాన్యాన్ని వేరువేరుగా ఆరబెట్టు కోవలసినదిగా సూచించడమైనదన్నారు.

బాగా తడిచిన ధాన్యం రంగు మారకుండా మరియు మొలకెత్తకుండా ఉండుటకు కళ్ళు ఉప్పు కలిపి ఆరబెట్టవలసిందిగా కోరారు. మండలంలో సుమారు 480 టన్నుల ధాన్యం పాక్షికంగా తడిసిటనట్లు జిల్లా స్థాయి అధికారులకు ఇదే విషయాన్ని తెలియజేసినట్లు పేర్కొన్నారు.ఈ పరిశీలనా కార్యక్రమంలో సంబంధిత విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

# జగ్గంపేట నియోజకవర్గంలో సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం



**జగ్గంపేట,మేజర్న్యూస్ :** జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేట శివారుణ గల పరిణయ ఫంక్షన్ హాల్లో క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంగళగిరి జనసేన పార్టీ ఆఫీస్ నుంచి వచ్చిన ఐటి కోఆర్డినేటర్ సాయి, మరో కోఆర్డినేటర్ జనార్ధన్ పర్యవేక్షణలో క్రియాశీలక సభ్యుల సంబంధించి క్రియాశీలక కిట్లను వాలంటీర్లకు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ చేయనటువంటి గొప్ప ఇన్సూరెన్స్ కార్యక్రమాన్ని జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదల పవన్కళ్యాణ్గారు చేస్తున్నారని, ఒక పార్టీ కార్యకర్తను తమ సొంత కుటుంబ సభ్యుడిగా భావించి కార్యకర్తకు ఏమైనా అయితే వారి కుటుంబానికి అండగా నిలవడానికి ఈ ఇన్సూరెన్స్ కార్యక్రమం పెట్టారని, గత సంవత్సరం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు మన నియోజకవర్గంలో 7000 జరిగితే ఈసారి వాటిని రెట్టింపు చేసి 14000 సభ్యత్వాలు చేసాము అని అన్నారు. ఎవరికి ఎటువంటి ఆపద వచ్చిన 48 గంటలలోపు పార్టీ ఆఫీస్ కి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం 4 మండలాల జనసేన క్రియాశీలక వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులుగా స్వర్ణపూడి



**ఏలేశ్వరం,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ పూర్వాధ్యక్షులు స్వాతి ప్రసాద్,కార్యదర్శి సుంకర ప్రసాద్, ఎన్నికల అధికారి దురానిల ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్ట్ కాకినాడజిల్లా మహాసభ జేఎన్టీయూ అల్లుమిని ఆడిటోరియంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ప్రభుత్వ విప్పు యనమల రామకృష్ణుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కాకినాడ జిల్లా ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా ఏలేశ్వరం ఆంధ్రప్రభ పత్రిక విలేకరిగా పనిచేస్తున్న స్వర్ణపూడి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీనివాస రావును పలువురు విలేకరులు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అలాగే ప్రజా ప్రతినిధులు ఏలేశ్వరం చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య, టిడిపి యువ నాయకులు బొద్దిరెడ్డి గోపాలకృష్ణ, మండల ఎంపీపీ గొల్లపల్లి నరసింహామూర్తి, మోదీ నారాయణస్వామి, బూర్ల సత్తిబాబు, శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై పూర్తి అవగాహనతో ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్, మెడికల్, పిల్లల చదువులు వంటి సమస్యలను యూనియన్ అధ్యక్షులకు తెలియ పరిచి ప్రభుత్వంతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సహచర పాత్రికేయులు శిడగం శ్రీనివాసరావు, పారేపల్లి గంగా ప్రసాద్,దొంతంశెట్టి సతీష్, తొగరా సూరిబాబు, షేక్ హుస్సేన్, షేక్ ఇమ్రాన్,దాసరి కృష్ణ, ఎస్ మల్లికార్జునరావు, ఆకుల శివాజీ తదితరులు సత్కరించారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భావన నిర్మాణానికి సోమవారం కొత్తపేటకు చెందిన తురగా సత్యనారాయణమూర్తి, తురగా గోపాలకృష్ణమూర్తి, వారి కుటుంబ సభ్యులు రూ.లక్ష విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపరిండెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటం అందించారు.

## డిప్యూటీ తాసిల్దార్కు ఆర్టీసీ ఎన్ఎంయూ వినతి పత్రం



**ఏలేశ్వరం,మేజర్న్యూస్ :** ఆర్టీసీలో నెలకొని ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎన్ఎంయు సభ్యులు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ డిపో కార్యదర్శి కే త్రిమూర్తులు మాట్లాడుతూ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ 58 డిమాండ్ల లో ఉద్యోగ భద్రత 1/2019 సర్కులర్ను అమలు చేయాలని మెమోరాండం లో ఉన్న సమస్యలు పరిస్కారం కోరుతూ దఫదాపాలుగా మేనేజమెంటు కు మా నిరసన కార్యక్రమలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోలో చేసినప్పటికి స్పందించి లేకపోయే సరికి, 5వ దఫాగా సోమవారం రాష్ట్ర కమిటీ ఇచ్చిన మెమోరాండం లోని సమస్యలు,డిపో సమస్యలతో కూడిన వినతి పత్రం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్కు సమర్పించినట్లు ఆయన తెలిపారు.దీంతో డిటివెంటనే స్పందించి తక్షణమే ప్రభుత్వానికి అందచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు కెకామేశ్వరరావు,కె ప్రవీజ్, పిశ్రీనువాసరావు, రమణ, శివ, కె.రాజు, కెఎస్ నారాయణ తదితరులు ఉన్నారు.